


4

**జీవో 49 రద్దు చేసే వరకు రాష్ట్రవ్యాప్త ఉద్యమం**


# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 24 ఆగస్టు 2025 పేజీలు : 10


## తాంసి లో అంగరంగ వైభవంగా

# ఎద్దుల (పొలాల) పండుగ



- హాజరైన జిల్లా కలెక్టర్, ఎస్పీ, బోథ్ ఎమ్మెల్యే
- బాజా భజంత్రీలతో ఘన స్వా గతం
- రంగులు దిద్ది ఎద్దుల ఊరే గిం పు
- గ్రామస్తుల తో కలిసి ఎద్దులకు పూజలు చేసిన కలెక్టర్, ఎమ్మె ల్యే



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 23, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా తాంసి మం డల కేంద్రంలో శనివారం ఎద్దు ల (పొలాల)పండుగ అంగరం గ వైభవంగా జరిగింది. ప్రతీ సంవత్సరం సాధారణంగా జ రుపుకునే ఈ ఎద్దుల (పొలాల పండుగను మండల ప్రజలు ఎ ప్పుడూ చూడని విధంగా క న్నుల పండువగా ఈ సారి జరి గింది. తాంసిలో ఎద్దుల పండు గ ఒక జాతరను తలపించింది. అధికా రికంగా నిర్వహించిన ఈ పొలాల పండుగలో ప్రజలు అ ధి కారులు ఎంతో ఉత్సాహం గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి హాజరైన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ ...మిగతా 2లో

## అమృత్ 2.0 పనులు

# వేగవంతం చేయాలి

**..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 23 ప్రజా జ్యోతి:**

ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో కొనసాగుతున్న అమృత్ 2.0 పనులను తహసిల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా నివాసాలకు త్రాగునీరు అందించడంతో పాటు అమృత్ 2.0 పథకంలో నిర్మిస్తున్న నీటి ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సబ్ కలెక్టర్ మనోజ్, తహసిల్దార్ కృష్ణ లతో కలిసి సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను



పరిశీలించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆసుపత్రికి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. డయాలసిస్ సెంటర్ ను పరిశీలించి కిడ్నీ బాధితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కన్నాల గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు కొరకు అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



2 లో..

# సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి

ప్రస్తుత సైబర్ మోసాలపై, సోషల్ మీడీయాలో జరుగుతున్న నేరాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి

ఈవారం జిల్లా 14 సైబర్ ఫిర్యా దులు

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

# తాంసి లో అంగరంగ వైభవంగా ఎద్దుల (పొలాల) పండుగ

(మొదటి పేజీ తరువాయి)



రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ గ్రామస్తులు ఉత్సాహంగా భాజాభజంత్రీల తో ఘనంగా స్వాగతం పలికా రు. మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో అతిథుల ను గ్రామానికి స్వాగతించారు. రైతులు పెద్ద ఎత్తున ఈ జాతర కు ఎద్దులతో తరలివచ్చారు. రైతులు తెల్లవారుజామున లే చి తలంటు స్నానం ఆచరించి కొత్త బట్టలు ధరించి ఉదయం నుంచి ఎడ్లను అటవీ ప్రాంతా నికి తీసుకెళ్లి చెరువులో, వాగు లో, నీటితో కడిగి శుభ్రపరిచి, రంగులతో అలంకరించారు. ఎ డ్లను గంగి రెద్దుల మాదిరిగా అలంకరించి హనుమాన్ మం దిరానికి తీసుకువచ్చారు.ముం దుగా ఎడ్లకు ఇళ్లలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చు కొని అనంతరం హనుమాన్ ఆలయానికి తీసుకు వచ్చారు. ఆలయంలో జిల్లా కలెక్టర్ రాజ ర్షిషా, జిల్లా ఎస్పీ అఖిల్



మహా జన్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్ లు రైతులతో కలిసి ఎడ్ల కు ప్రత్యేక పూజలు చేశారు. ధూప, దీప నైవేద్యాలు సమ ర్పించారు. ముందుగా హను మాన్ ఆలయంలో భక్తి శ్రద్ధల తో పూజ కార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం ఎడ్లకు పూజారులు,అర్చకుల మంత్రో చ్ఛారణల మధ్య ప్రత్యేక పూ జలు చేశారు. అనంతరం గ్రా మంలో ఎడ్లను ఊరేగించి హ నుమాన్ మందిరం చుట్టూ ప్రది క్షణలు జరిపించి ఇళ్లలోకి తీ సుకెళ్లారు. గ్రామంలో ఒక పం డుగ వాతావరణంలో ఈ జాత ర జరిగింది. భక్తిశ్రద్ధలతో గ్రామ స్తులు ఏకతాటిపైకి వచ్చి ఈ పండుగను ఆనందోత్సహాల మధ్య జరుపుకున్నారు. ఎన్న డు లేని విధంగా ఈసారి కన్ను ల పండుగగా తాంసిలో ఎద్దుల పండుగ జరగడం



పట్ల గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేశారు. పొలాల పండుగను తమ గ్రా మంలో జరుపుకునేందుకు ఎం పిక చేసినందుకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహా జన్, ఎమ్మెల్యే అనిల్ జాధవ్ లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతీ సంవత్సరం నిర్వహిస్తాం

స్టేట్ టీం ఎన్జీవో ఆధ్యకలా ప్రొ ఫెసర్ జయదీర్ తిరుమల రా వుస్టేట్ టీమ్ ఎన్ జివొ ఆద్యకళా ప్రొఫెసర్ జయదీర్ తిరుమల రావు, జిల్లా యంత్రాంగం ఆద్వ ర్యంలో ఈ పండుగ నిర్వహిం చారు. ఈ కార్యక్రమం ప్రారం భోత్సవంలో జ్యోతి ప్రజ్వలన చేసి పండుగకు శుభారంభం చేశారు. అనంతరం, ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఈ పండుగలు గ్రామీణ జీవన శైలి లోని సంప్రదాయాలను, వ్యవ సాయానికి ఉన్న గౌరవాన్ని ప్ర తిబింబించే వని అన్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయ ధీర్ తిరుమల రావు జ్ఞాపికను అందజేశారు.జిల్లాలో పొలాల పండుగ సంస్క్రృతి సంప్రదా యాలతో "పొలాల పండుగ మన సంస్కృతిని, వ్యవసా యాన్నీ ప్రతిబింబించే పండుగ ప్రాశస్త్యాన్ని నలుదిశలా చాటి చెప్పేలా రాష్ట్ర స్థాయిలో గుర్తిం పు పొందేలా ఘనంగా నిర్వ హించుకున్నామని , వచ్చే ఏడాది ఆదిలాబాదు నుండే కాదు హైదరాబాదు నుండి ప ర్యాటకులు వచ్చేలా యువత కలసికట్టుగా కృషి చేయాలని తెలిపారు. ప్రొఫెసర్ మాట్లాడు తూ తాంసి మండలం లో ఒక ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చదనంతో, ఎన్నో హంగుల తో, పారే నదితో, ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఈ

నేల లో ఇం తటీ మహత్తర ఘట్టాన్ని ఈ రోజు ఇక్కడ ఏర్పాటు చేసుకు న్నామని, అందుకు కలెక్టర్,, గ్రామ ప్రజలు, జిల్లా యంత్రాం గం సహయ సహకారాలు అందించి, మంచి కార్యక్రమా నికి పునాది వేయడం జరిగింద నీ ఆన్నారు. ఇది ప్రకృతి పం డుగ యువత ఈ కార్యక్రమా ల్లో చురుగ్గా పాల్గొని ముందు కు రావాలని కోరారు. జిల్లా క లెక్టర్ రాజర్షి షా ప్రొఫెసర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయ న యువకుడు కాదు వృద్ధుడు, తలపండిన వారు, ఆలోచన లో జ్ఞానం కలిగినవారు అని కొనియాడారు. గత కొద్ది రోజు ల నుండి అందరితో సమావేశా లు నిర్వహించుకుని ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లను తావివ్వకుండా అందరి సహ కారం తో విజయవంతం చేశా రని కృతజ్ఞతలు తెలిపారు.

ఆదిలాబాదు జిల్లాకు వందేళ్ల చరిత్ర ఉందని, ఈ ప్రకృతి పం డుగ రైతులు, మానవులు, ప శువులు ప్రకృతితో ఉన్న ప్రేమ ఆప్యాయత అనురాగాల తో కూడుకున్న ఈ పండుగ గురిం చి తెలంగాణ లో తెలియజే య బోతున్నామని, ఇది ఈ ఏడాది నుండే ప్రారంభించు కున్నామని, ప్రతీ ఏడాది ఇలా గే ఘనంగా నిర్వహించుకోవాల ని ఆన్నారు.శాసన సభ్యులు అనిల్ జాధవ్ మాట్లాడుతూ ఈ రోజు ఎంతో శుభదినమని, ఈ పండుగను ఇంత ఘనంగా నిర్వహించుకోవడం ఇదే ప్రథ మం అని, భవిష్యత్తులో తర తరాలుగా గుర్తుండిపోయే ఈ రోజూ అని ఆన్నారు. ఈ పం డుగ రోజూ ఉపవాసం ఉండి ఎద్దులను అలంకరించి హను మాన్



ఆలయం చుట్టూ త్రిప్పు తూ పండుగను నిర్వహించు కుని ఉపవాసదీక్ష విరమిస్తార న్నారు.ఈ సందర్భంగా మంచి అలంకరణలతో ఉన్న ఎద్దుల ను గుర్తించి మొదటి, రెండవ, మూడవ బహుమతులు అంద జేశారు.తాంసి కి మంచి చరిత్ర ఉందని , రానున్న రోజుల్లో మంచి టూరిజంగా చరిత్ర కె క్కుతుందని, అందుకు పర్యా టకరంగం గా తయారయ్యేలా యువత చొరవ చూపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఆన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సమాచార శాఖ అ ధికారి (డిపిఆర్ ఓ) ఆద్వర్యం లో సారధి కళాకారుల ఆట పా ట, మిట్టురవి బృంద కళాకారు ల ప్రదర్శనలు ఆకట్టుకున్నా యి.ఈ మహోత్సవం లో అద నపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, గ్రంథాల య ఛైర్మెన్, మల్లెపూల నర్స య్య, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, రవికిరణ్, జిల్లా అధికారులు, తదితరులు



# సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి

**జిల్లాలోని సైబర్ వారియర్స్ కు టీ షర్ట్స్**

**ప్రతి పోలీస్ స్టేషన్ లో ఒక సైబ ర్ వారియర్**

**ప్రస్తుత సైబర్ మోసాలపై, సో షల్ మీడియాలో జరుగుతున్న నేరాలపై ప్రజలకు పూర్తి అవ గాహన కల్పించాలి**

**ఈవారం జిల్లా 14 సైబర్ ఫిర్యా దులు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 23, (ప్రజా జ్యోతి)**

ప్రస్తుత సమాజంలో సైబర్ నే రాలు పెరిగిపోతున్న సందర్భం లో ప్రతి జిల్లాలో ప్రతి ఒక్క పో లీస్ స్టేషన్ లో ఒక సైబర్ వారి యర్ను కేటాయించి ప్రత్యేకంగా సైబర్ పై పోరాటాన్ని నిర్వహిం చడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎ స్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం లో 19 పోలీస్ స్టేషనలలో సైబ ర్ విధులు నిర్వహిస్తున్న సైబర్ వారియర్స్ కు ప్రత్యేకంగా టీ షర్ట్స్ ను అందజేసి ప్రోత్సహిం చారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో సైబర్ వారియర్ ను గుర్తించే విధంగా హైదరాబాద్ నుండి సైబర్ సెక్యూరిటీ బ్యూరో వారు ప్రత్యేకంగా తయారు చేయించి జిల్లాకు కేటాయించడం జరిగిం దని తెలిపారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలకు అడ్డుకట్ట వే యాలంటే అవగాహన తప్పని సరి అని, గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి అవగాహన సదస్సు లు, పోలీసు మీకోసం సదస్సు లు ఏర్పాటు చేసి యువతకు, ప్రజలకు, ప్రస్తుతం సైబర్ నేర గాళ్లు ఉపయోగిస్తున్న పద్ధతు లను సవివరంగా ఎప్పటికప్పు డు వివరించాలని సూచించా రు. సైబర్ నేరానికి గురైన వెం టనే 1930 నంబర్ కు సంప్ర దించాలనితెలియజేయాలన్నారు. లేనియెడల ప్రభుత్వం ద్వా రా నిర్వహిం చబడుతున్న అనే వె బ్సైట్ లో ఫిర్యాదులను సమ ర్పించాలని సూచించారు. ము ఖ్యంగా పోలీసు సిబ్బంది ప్రస్తు త సమాజంలో ఉన్న అధునా తన సాంకేతిక పరిజ్ఞానాన్ని, పోలీసు వ్యవస్థలో అందించ బడిన నూతన సాంకేతిక పరి జ్ఞానాన్ని ఉపయోగించుకొని కేసుల చేతనను, దర్యాప్తును కొనసాగించి నేరస్థులను పట్టు కోవాలని సూచించారు. బాధి తులకు వీలైనంత త్వరగా సరై న న్యాయం అందించినప్పుడు పోలీసు వ్యవస్థపై ఉన్న గౌర వం మరింత పెరుగుతుందని సూచించారు. పోలీస్ స్టేషన్ లో వచ్చిన ఫిర్యాదుల పట్ల గౌ రవంగా వ్యవహరిస్తూ వారి ఫిర్యాదులను స్వీకరించి త్వరి తగతిన దర్యాప్తులను చేసి కే సులను చేదించాలని సూచిం చారు. ప్రస్తుత సమాజంలో నకి లీ జాబ్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, తక్కువ స మయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని అత్యాశతో ప్ర జలు,యువత,నిరుద్యోగులు మోసపోతున్నారనే విషయా న్ని గ్రహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సైబర్ డి. ఎ స్.పి హసీబుల్లా, ఏఎస్ఐ సు రేందర్, సైబర్ సిబ్బంది సంతో ష్, ఏసుదాస్, శివ సాయి, సైబ ర్ వారియర్స్ తదితరులు పాల్గొన్నారు. ఈవారం జిల్లాలో నమోదైన సైబర్ నేరాల వివరాలు. ఈ వారంలో మొత్తం 14 ఫి ర్యాదులు రాగా అందులో కొ న్నింటి వివరాలు నేరడిగొండ లో బాధితునికి లా టరీలో డబ్బులు వచ్చిందని 18 వేల రూపాయల జీఎస్టీ కడితే లక్ష రూపాయలు వస్తా యని చెప్పి మోసం చేసిన ఘ టన ఫిర్యాదు ద్వారా వెలుగు లోకి వచ్చింది.మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని బాధితురా లు ఇన్ స్టాగ్రామ్ లో ఆభరణా లు ఖరీదు చేసి వాట్సప్ ద్వా రా తాము చేసిన ఆర్డర్లు ట్రా కింగ్ చేయవచ్చు అని మోస పోవడం జరిగిందని ఫిర్యాదు అందింది. అనవసర లింకు ల ను ఓపెన్ చేయడం వల్ల తెలి యని అప్లికేషన్లు మొబైల్ లో డౌన్లోడ్ అయి, వ్యక్తిగత సమా చారాన్ని చోరీ చేసే అవకాశం ఉన్నందున పట్టణంలో ఒక ఫిర్యాదు అందిందన్నారు. ఇంద్రవెల్లి లో బయటి దేశాల లో ఉద్యోగం నెలకు లక్షలు సం పాదించవచ్చని నమ్మబలికి, బాధితుని వద్ద నుండి 70,0 00 రూపాయలను తస్కరించ డం జరిగిందన్నారు. ఆన్ లైన్ లో లోన్ అప్లికేషన్ ద్వారా నకి లీ లోన్ అప్లికేషన్ లు వివరాల ను పొందుపరిచడంతో అతని అకౌంట్ నుండి సైబర్ నేరగాళ్లు 23 వేల రూపాయలను తిర స్కరించడం జరిగింది.



# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**బోథ్: ఆగస్టు 23, (ప్రజా జ్యోతి)**

విమలాకర్ ఫౌండేషన్ మరియు కిమ్స్ రీసెర్చ్ అండ్ ఫౌండేషన్ సెంటర్ సౌజన్యంతో పీపుల్స్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం బోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్ లో నిర్వహించిన ఉచిత జీఐ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంకు విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి బోథ్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుండి సుమారు 400 మంది పైగా ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో రక్తపరీక్షలు సీబీపీ, సీరమ్ క్రియాటినిన్, రాండమ్ బ్లడ్ షుగర్, లివర్ ఫంక్షన్ టెస్ట్, లిపిడ్ ప్రొఫైల్ తో పాటు ఎండోస్కోపీ, అల్ట్రాసౌండ్ (అబ్డమెన్ %డ% పెల్విస్), ప్రాక్టోస్కోపీ, ఈసీజీ వంటి రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం ఫలితాలను అందజేశారు. రిపోర్ట్ ల ఆధారంగా వైద్యులు మందులను సూచించారు. వ్యాధి లక్షణాలను బట్టి ఆహారపు అలవాట్లు మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి మార్పులపై సలహాలను సూచనలను వైద్యులు అందించారు. అనంతరం డా. విమలాకర్ రెడ్డి మాట్లాడుతూ బోథ్ ప్రాంతంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం తృప్తిని కలిగించిందని అన్నారు. ప్రజలు ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించుకోవడం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన డాక్టర్లు, వైద్య సిబ్బంది మరియు వాలంటీర్లకు టీమ్ విమలాకర్ ఫౌండేషన్ కృతజ్ఞతలు తెలిపింది.





# మోటార్ సైకిల్ పై నాటుసారాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**ఖానాపూర్ ఆగస్టు 23 (ప్రజా జ్యోతి**

) మోటార్ సైకిల్ పై నార్త్ సారాను తరలిస్తున్న వ్యక్తి అరెస్టు చేసినట్లు నిర్మల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రంగస్వామి తెలిపారు కడెం మండలంలోని పెద్దూర్ తండా చెందిన ఇస్లావత్ శ్రీనివాస్ తన ద్విచక్ర వాహనం మీదా పెద్దూర్ తండా నుండి చిన్న బెల్లల్ గ్రామానికి 15 లీటర్ల నాటుసారాయి తరలిస్తుండగా పట్టుకున్న మన్నారు కేసు నమోదు చేసి ఆయన బైక్ మ 15 లీటర్లు నాటుసారాయి సెల్ఫోన్ స్వాధీనం చేశామన్నారు నాటుసారాయి తయారీ చేసిన, అమ్మి న, రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టుకున్నవారిలో నిర్మల్ ఎక్సైజ్ ఎస్ ఐ అభిషేకర్, సిబ్బంది వెంకటేష్, హరీష్, సాయి, రాజేందర్, ఇర్ఫాన్, రవళి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ విద్యుత్ సమస్యలపై ఏడికి వివరించిన మానవ హక్కుల కమిటీ అధ్యక్షులు ఎంఏ వకీల్

**ఖానాపూర్ ఆగస్టు 23 (ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ పట్టణంలోని పద్మావతి నగర్ అర్బత్ కాలనీలో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై జూన్ 17న ఖానాపూర్ విద్యుత్ కార్యాలయనికి విచ్చేసిన చైర్పర్సన్ బృందానికి జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం ఏ వకీల్ ఫిర్యాదు చేశారు ఈ మేరకు ఆగస్టు 22న నిజామాబాద్ ఏడి కార్యాలయంలో విచారణ జరుగుతున్నట్లు సమాచారం ఇవ్వడంతో వకీల్ ఏడి రాజేశ్వర్ నిజామాబాద్లో పూర్తి వివరాల ప్రతిని అందజేశారు దీంతోతక్షణ పరిష్కారానికి సూపరిండెంట్ విద్యుత్ ఇంజనీర్ నిర్మల్ చైర్ పర్సన్ బృందంతో సమస్యలపై చర్చించి ఆదేశిస్తామని హామీ ఇచ్చినట్టు వకీల్ అన్నారు



# అంబరాన్నంటిన పోలాల పండుగ సంబరాలు

**ఇంటింట భక్తిశ్రద్ధలతో గో ,వృషభ పూజలు**

**కుటుంబ సమేతంగా గో ,వృషభాలకు రంగురంగుల తో ముస్తాబు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 23 ,( ప్రజాజ్యోతి ).**

నిర్మల్ జిల్లా కేంద్రంలో పలు కాలనీలలో గృహాలలో కులాల అమావాస్య సందర్భంగా గో వృషభ పూజలు నిర్వహించారు ప్రతి ఇంటిలో పిల్లాపాపలతో ఉదయాపూర్వమే తలంటు స్నానాలు చేసి రంగురంగుల వస్త్రాలు ధరించి మట్టితో చేసిన గోవులు మరియు వృషబాల విగ్రహాలను ఏర్పాటు చేసి చక్కగా భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు ప్రతి ఇంటిలో పిండి వంటలు ముఖ్యంగా భక్షాలు గారెలు వివిధ రకాల కూరగాయలతో వంటలు వండి వృషభాలకు నివేదనలు చేసి ప్రత్యక్ష గో ,వృషభాలకు తినిపించారు. కొందరు గోశాలలకు వెళ్ళి గోవులను పూజించాం ు.ఇళ్ళలో గల పిల్లలకు చక్కటి ఆరోగ్యం ప్రసాదిం చ ుమని గో ,వృషాభాలను ప్రార్థించారు .పిల్లలకు భక్షాలు ,గారెలను వాయనంగా ఇచ్చి వాళ్ళను ఆశీర్వదించి ,కడుపు నోముగా జరుపుకున్నారు. గో ,వృషభాలు ఉన్నవారు వాటివాటి ప్రదేశాలకు కుటుంబ సమేతంగా వెళ్ళి వాటిని రంగురంగులతో ముస్తాబు చేసి వాటిని ఊరేగింపుగా ఆలయానికి తీసుకువెళ్ళి ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేపించి వాటితో ఆనందంగా గడిపారు.







# నాణ్యంగా నిర్మించండి



**-నాసిరకానికి ఆస్కారం లేకుండా చూడాలి**

**-ఆదిలాబాద్ జిల్లా జడ్జి కే ప్రభాకర్ రావ్**

**బోథ్, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండల కేంద్రంలోని నూతన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవన నిర్మాణ పనులను జిల్లా జడ్జి కే ప్రభాకర్ రావ్ స్థానిక న్యాయవాదులతో కలిసి పనులను శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా జడ్జి నిర్మాణ పనులను చేపడుతున్న యాజమాన్యనికి నాసిరకం గా పనులను చేయకుండా నాణ్యతతో కూడిన నిర్మాణ పనులు తొందరగా పూర్తి చేయాలనీ నాసిరకానికి ఏ కోశానా చోటు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వామన్ రావ్ దేశపాండే సెక్రటరీ పంద్రం శంకర్ న్యాయవాదులు సుభాష్ మోహన్ రావ్ ఆడెపు హరీష్ కుమ్మరి విజయ్ కుమార్ రాజు మహేష్ సూపరింటెంట్, శేఖర్ రెడ్డి పోలీసు పాల్గొన్నారు



# ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో నేడు వరంగల్ లోబహిరంగ సభ

### విజయవంతం చేయండి

### ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్

### బహిరంగ సభ కరపత్రాల పంపిణీ

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 23, (ప్రజా జ్యోతి)**





ఆదివాసీ హక్కులు- కార్పొరేటీ కరణ, కగార్ హత్యాకాండ- కాల్పుల విరమణ అంశంపై ఈ నెల 24 న (నేడు)ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక అధ్వర్యంలో హన్మకొండ అంబేద్కర్ భవన్ లో జరిగే బ హిరంగ ను విజయవంతం చే యాలని ఆదివాసీ హక్కుల పో రాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ కోరారు. తుడుం దెబ్బ ఆధ్వర్యంలో శనివారం అది లాబాదు జిల్లా కేంద్రంలోని కొ మరంభీం కాలనీలో కరపత్రా లు ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆదివాసీ హక్కుల పో రాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రె సి డెంట్ గోడం గణేష్ మాట్లాడుతూ మధ్యభారత దేశంలో ఉన్న ఖనిజ సంపదను కార్పొ రేట్లకు కట్టబెట్టడం కోసం దండకారణ్యంలోని ఆదివాసీ లను, ఆదివాసీల పక్షాన పోరా డుతున్న మావోయిస్టులను ఆ పరేషన్ కగార్ పేరిట అంత మొందించాలని కేంద్ర ప్రభు త్వం ప్రయత్నం చేస్తోందని అ న్నారు. భారత రాజ్యాంగం ప్ర కారం ప్రతి మనిషికి జీవించే హక్కు ఉందని,కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ ప్రజల జీవించే హ క్కును కాలరాస్తుందని, ఆదివా సీల రక్షణకోసం రూపొందించి న చట్టాలను తుంగలో తొక్కు తూ ఆపరేషన్ కగార్ పేరిట మారణకాండను కొనసాగిస్తుం దని, ఆదివాసీల మీద హత్యాకాండా కొనసాగిస్తున్న ఆపరేష న్ కగార్ ను వెంటనే నిలపేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. ప్రజలు, విద్యార్థులు, కార్మికులు, మేధావు లు ఆదివాసీ హాక్కుల పోరాట సంఘీభావ వేదిక అధ్వర్యంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నా రు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తు డుందెబ్బ) రాష్ట్ర కార్యనిర్వణాధ్యక్షులు గోడం గణేష్ తోపాటు తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్,ఆదివాసి మహిళాసంఘం జిల్లా అధ్యక్షు రాలు గోడం రేణుక,ఆదివాసి మహిళా సంఘం జిల్లా ఉపా ధ్యక్షురాలు ఉయిక ఇందిరా, డివిజన్ అధ్యక్షులు ఆత్రం గ ణపతి, సోయం లలితాబాయి తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక హనుమన్ చాలీసా పారాయణం



**బోథ్, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)**

సోనాల గ్రామంలోని రామాలయంలో హిందూ ధర్మ జాగరణ మండలి ఆధ్వర్యంలో ప్రతి శనివారం హనుమాన్ చాలీసాను పటిస్తున్నట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ గత సంవత్సరం శనివారం రోజున ప్రారంభించిన సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిరంతరం ప్రతి వారం కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం సభ్యులతోపాటు భక్తులు, విద్యార్థులు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. అలాగే నేటి శనివారంతో 88వారాలను పూర్తి చేసుకున్నట్లు సభ్యులు తెలిపారు. హనుమాన్ చాలీసా పారాయణం వలన భక్తిశ్రద్ధలు, ఏకాగ్రత ,ఆధ్యాత్మికత,క్రమశిక్షణ, మంచి భావాలు, ధైర్యం ,తేజస్సు మొదలైన గుణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు . ముఖ్యంగా హనుమాన్ చాలిస్ తో పాటుగా ప్రతి వారం భగవద్గీత శ్లోకాల పఠనం కూడ చేస్తున్నట్లు సభ్యులు తెలిపారు. వంద వారాల వరకు పారాయణం కొనసాగుతుందని తెలిపారు.

# ఐక్యతతోనే గ్రామ అభివృద్ధి

### - సామాజిక సేవకులు చట్ల ఉమేష్

### - సాయినగర్ ఎస్సీ కాలనీ లో శ్రీ యూత్ లోగో ఆవిష్కరించిన ఉమేష్

### - కాలనీవాసుల సన్మానం

**బోథ్, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)**

ఐక్యతతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, బోథ్ గ్రామస్తులమంతా ఐక్యంగా ఉండి గ్రామన్ని అభివృద్ధి చేసుకుందామని సామాజిక సేవకులు, సొసైటీ డైరెక్టర్ చట్ల ఉమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం సాయి నగర్ ఎస్సీ కాలనీలోని శ్రీ యూత్ యువకుల లోగోను ఉమేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. కాలనీ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ యూత్ యువకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.





# జీవో 49 రద్దు చేసే వరకు రాష్ట్రవ్యాప్త ఉద్యమం

### బి జె ఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

### అసెంబ్లీలో లేవ నెత్తుతాం

### కామారెడ్డి ఎమ్మెల్యే కాటి పెల్లి వెంకటరమణారెడ్డి

### ఇది కక్షపూరితమైన జీవో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

### ఎమ్మెల్యే హరీష్ బాబు నిరవధి క దీక్ష విరమణ

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 23, (ప్రజా జ్యోతి)**




ఆదివాసి గిరిజనులకు శాపంగా మారిన జీవో 49 ని రద్దు చేసే వరకు ఉద్యమం చేపడుతూనే ఉంటామని ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేస్తామని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అ న్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే పా ల్వాయి హరీష్ బాబు కాగజ్ నగర్ పట్టణంలో జివో 49 ను రద్దు చేసి, సంబంధిత పోడు భూముల సమస్యను రాష్ట్ర ప్ర భుత్వం వెంటనే పరిష్కరించా లని డిమాండ్ చేస్తూ చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు (ఆమరణ ని రాహార దీక్ష)కు బిజెఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, కామా రెడ్డి ఎమ్మెల్యే కాటిపెల్లి వెంకట రమణారెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ లు సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భం గా అడవులలో నివసించే ఆది వాసి గిరిజనులకు పెను శాపం గా ఉన్న జీవో 49 నీ వెంటనే ర ద్దు చేయాలని పోడు భూము ల సమస్యను పరిష్కరించాల ని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు గత కొన్ని రోజుల నుండి అమరన నిరాహార దీక్ష చేస్తు న్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నా రు. ఆదివాసిలో పై రాష్ట్ర ప్రభు త్వం కపట ప్రేమను ఒలక బో స్తోందని, వారి సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేద ని, ఉద్య మిస్తేనే స్పందిస్తున్నా రని పేర్కొన్నారు. ఈ సమస్య పై అసెంబ్లీ లో మాట్లాడి బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఉ ద్యమం చేపడతామని కామా రెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి హెచ్చరించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడు తూ ఆదివాసి గిరిజనులను అ టవీ ప్రాంతం నుంచి తరలిం చేందుకు కుట్ర పూరితంగా జి వో 49 నీ తీసుకొచ్చారని ఆరో పించారు. ఈ సందర్భంగా పా ల్వాయి హరీష్ బాబు చేపట్టి న అమరణ నిరాహార దీక్ష ను నిమ్మరసం ఇచ్చి విరమింప జేశారు.ఈ సత్యాగ్రహ నిరవధిక దీక్షకు బీజేఎల్పీ నేత ఎమ్మె ల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆ దిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ సంఘీభావం తెలిపారు.



# సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డీ మరణం ప్రజాఉద్యమాల కు తీరని లోటు

### సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శ నాల మల్లేష్



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 23, (ప్రజా జ్యోతి)**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపి ఐ మాజీ జాతీయ ప్రధాన కా ర్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డీ మరణం కమ్యూనిస్టు ఉ ద్యమాలకు,ప్రజా పోరాటాలకు తీరని లోటని సిపిఎం జిల్లా కా ర్యదర్శి దర్శనాల మల్లేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1998 - 2004 లో రెండుసార్లు ఎంపి గా సేవ లందించారని, పార్ల మెంట్ లో పేదల గళాన్ని విని పించారని అన్నారు. అగ్రకులం లో పుట్టి అణగారిన ప్రజల కో సం జీవితాన్ని అంకితం చేశార న్నారు. సురువరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న పోరాట యోధుడన్నా రు. సురవరం సుధాకర్ రెడ్డీ మరణం ప్రజాఉద్యమాలకు తీరనిలోటని, అయన వారస త్వాన్ని ముందుకు తీసుకెళ్లా లని ఆయన కోరారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష, ప్రజా స్వామ్య ఉద్యమాలకు తీరని లోటు

### సీపీఐ అదిలాబాద్ పట్టణ స మితి ఆధ్వర్యంలో ఘనంగా ని వాళులు

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 23, (ప్రజా జ్యోతి)**







సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధు డు, సిపిఐ జాతీయ మాజీ ప్ర ధాన కార్యదర్శి, మాజీ పార్ల మెంటేరియన్ సురవరం సుధా కరరెడ్డి మరణం వామపక్ష, ప్ర జాస్వామ్య ఉద్యమాలకు తీర ని లోటని సీపీఐ ఆదిలాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి సిర్రా దేవెందర్, ఆదిలాబాద్ పట్టణ కార్యదర్శి చంద్రమౌళి అన్నా రు. సీపీఐ ఆదిలాబాద్ పట్టణ సమితి ఆధ్వర్యంలో సీపీఐ జి ల్లా కార్యాలయం భుక్తాపూర్ లో సూరవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వే సి ఘనంగా నివాళులర్పించా రు. ఈ సందర్భంగా సీపీఐ ఆది లాబాద్ జిల్లా సహాయ కార్య దర్శి సిర్ర దేవేందర్, పట్టణ కార్యదర్శి చంద్ర మౌళి లు మా ట్లాడుతూ సురవరం ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గ చ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసు పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగి సిన కొద్ది నిమిషాలకే తమ ఆ త్మీయ నేత సురవరం మరణిం చిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు, పార్టీ శ్రేణులు తీ వ్ర దిగ్భ్రాంతికి గురయ్యారన్నా రు. సురవరం సుధాకర్‌రెడ్డి 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్ రేవ్‌పల్లిలో జన్మించారని, ఆ యన తండ్రి వెంకట్‌రామ్‌రెడ్డి తెలంగాణ వైతాళికుడు, గో ల్కోండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి స్వ యా న సుధాకర్‌రెడ్డికి పెదనాన్న అ వుతారన్నారు. ఎఐఎస్‌ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదే శ్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గా, అనంతరం కాలంలో ఎస్ ఎఫ్, వైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన నేతృ త్వంలో పనిచేసిన ఆనేక మం ది విద్యార్థి, యువజన నాయ కులు తరువాత కాలంలో వివి ధ రాష్ట్రాల్లో రాజకీయ నాయ కులుగా ఎదిగారన్నారు. సుర వరం సుధాకరరెడ్డి చక్కని వా గ్దాటి, విషయ స్పష్టత కలిగిన వక్త అని, ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆక ర్షణ. గుర్తింపు పొందిన పార్ల మెంటేరియన్ గా కీర్తి గడించా రన్నారు. 2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహా స భలో ప్రధాన కార్యదర్శిగా ఎ న్నుకోబడ్డారని తెలిపారు. పు దుచ్చేరి (2015), కొల్లాం (201 8) మహాసభలో తిరిగి ఎన్నుకో బడిన సుధాకరరెడ్డి 2019 జు లై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణా లతో రిలీవ్ అయ్యారన్నారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సీపీఐ పార్టీ తరపున తెలియజేస్తున్నా మన్నారు. ఈ నివాళి కార్య క్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెస్రం భాస్కర్, చి ల్కా దేవిదాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గెడం కేశవ్, కట్ట కృ ష్ణ స్వామి, ఐఏఎల్ ప్రతినిధి సాయన్న, సామజిక కార్యకర్త వి.వి ప్రసాద్, సిపిఐ సీనియర్ నాయకులు కె. కిష్టయ్య, బత్తు ల గంగారెడ్డి,జి.వెంకటస్వామి, గజాంగుల రాజు, కె.గణపతి, నర్సింగ్ రావ్ తదితరులు పా ల్గొన్నారు.

# వచ్చే బుధవారం లోపు రిమ్స్ కార్మికులకు పెండింగ్ వేతనా లు ఇవ్వాలి

### యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సిర్ర దేవేందర్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 23, (ప్రజా జ్యోతి)**

వచ్చే బుధవారం లోపు రిమ్స్ కార్మికులకు పెండింగ్ వేతనా లు చెల్లించాలని లేకపోతే ఉ ద్యమం తీవ్రతరం చేస్తామని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సిర్ర దేవేందర్ హెచ్చరించారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని రిమ్స్ ఏఐటీయూ సీ అనుబంధం తెలంగాణ మె డికల్ కాంట్రాక్ట్ వర్లర్స్ యూని యన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ ముజీప్ ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో యూనియన్ రాష్ట్ర కా ర్యదర్శి సిర్రదేవేందర్ మాట్లా డుతూ గత మూడు సంవత్స రాలనుండి ప్రతి నెల 10 తారీ కు లోపు రిమ్స్ కార్మికులకు అ కౌంట్లో వేతనాలు పడేవి కానీ గత నెల వేతనాలు, ఈ నెల 23 తరికైనా వేతనాలు ఇ వ్వక పోవడం తో కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నార ని పేర్కొన్నారు. వెంటనే రిమ్స్ డైరెక్టర్ కానీ, కాంట్రాక్టర్ కానీ వే తనాలు వచ్చే బుధవారం లో పు పెండింగ్ వేతనాలు కార్మి కుల అకౌంట్ లో వేయకపోతే గురువారం నుండి ఉద్య మా లు తప్పవని రిమ్స్ డైరెక్టర్, సంబంధిత కృష్ణ కాంట్రాక్టర్ లకు హేచ్చరిక జారీ చేశారు. రిమ్స్ కార్మికుల%శీ%దరు ఉద్య మాలకు సిద్ధం కావాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమం లో యూనియన్ రిమ్స్ బ్రాంచ్ అ ధ్యక్షురాలు జి. సంగీత, యూ నియన్ జిల్లా నాయకులు మం గమ్మ, వెంకటేష్ పోలసాని, క మలమ్మ లు పాల్గొన్నారు.




# గాజుల పండుగ వేడుకలో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 23, (ప్రజా జ్యోతి)**





కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం గో యాగామ్ గ్రామంలో జరిగిన గాజుల పండుగ వేడుకల్లో టీ పీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కల సి పండుగ ఆనందాన్ని పంచు కున్నారు. సాంప్రదాయ పద్దతు ల్లో ఉత్సాహంగా జరిగిన ఈ వే డుకలో సుగుణక్కతో పాటు మహిళలు ఒకరి నొకరు గాజు లు మార్చుకుని పండుగ వా తావరణాన్ని కల్పించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లా డుతూ గాజుల పండుగ అనేది మహిళల ఐక్యతకు, సంప్రదా యాలకు ప్రతీక అని, ఇలాంటి పండుగలు ఆచార వ్యవహారా ల పరిరక్షణకు, సంప్రదాయ కు టుంబ అనుబంధాలను పెంచ డమే కాకుండా, గొడవలు ఉ న్నా తొలగిపోయి సంతోషాల తో ఉండటానికి దోహదపడతా యని పేర్కొన్నారు. ఈ దేశాన్ని పరిపాలించిన ఇందిరా గాంధీ ఆశయ సాధనలో భాగంగా రా హుల్ గాంధీ ఇందిరా ఫెల్లోషిప్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా భారతదేశ మహిళలను ఏకతాటిపైకి తీ సుకువచ్చి, వారు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగటానికి కృషి చేస్తున్నారు. ఇందులో మనమందరం కలసి పనిచే యాలని అన్నారు. మీకు ఎ లాంటి కష్టసుఖాలు ఉన్నా తాను ఎప్పుడూ అందు బా టులో ఉంటాను, మీ సేవ చే యడానికి నేనున్నానని సుగు ణక్క తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఇందిరా ఫెలోషిప్ జి ల్లా కో-ఆర్డినేటర్ కోవా ఇంది రా, మాజీ సర్పంచ్ రంజిత, వివో అధ్యక్షులు ఆత్మే శ్వరి, సుజాత, తులసి, నీలాబాయి, రుక్మిణి, మమతా, అరుణ, గ్రామ మహిళలు అందరూ కు లమత బేదాలు లేకుండా గా జుల కార్యక్రమంలో పాల్గొన్నా రు.





# వరద బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి..ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 23, (ప్రజా జ్యోతి)

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన వరద బాధి తులను రైతులను తక్షణమే ఆదుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డి మాండ్ చేశారు. ఇటీవల జిల్లా లో ఎడతెరిపి లేకుండా





కురిసి న వర్షాలకు ఆదిలాబాద్ ని యోజకవర్గంలో దాదాపు 25 వేల ఎకరాల వరకు నష్టం వా టిల్లిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. శనివారం రూరల్ మండలం చాందా గ్రా మంలో ఆయన పర్యటించా రు. ఈ సందర్భంగా పలు గ్రా మాలలో భారీ వర్షాలకు నష్ట పోయిన పంట పొలాలను పరి శీలించారు. అనంతరం ఎమ్మె ల్యే మాట్లాడుతూ భారీ వర్షాల కు పెనుగంగు, సత్నాల, మత్త డి వాగు వర్ద ఉధృతి కారణం గా రైతులు తీవ్రంగా నష్టపో యారని అన్నారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభు త్వంపై ఉందన్నారు. నష్టపో యిన పంటలలో సర్వే త్వరగా చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ప్రకృతి వైపరీత్యాల వ ల్ల నష్టపోయిన రైతులకు పరి హారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని భరోసా కల్పిం చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభు త్వం ఫసల్ బీమా పథకాన్ని అ మలు చేయాలని డిమాండ్ చే శారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, ఉన్నారు.

# అధికారులు ప్రజల కోసం ని ష్పక్షపాతంగా పనిచేయాలి

## ప్రజల ఓట్లతోనే ప్రభుత్వాల ఏర్పాటు

## ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 23, (ప్రజా జ్యోతి)

ఏ ప్రభుత్వం అధికారంలో ఉ న్నప్పటికీ ప్రజలు చెల్లించే ట్యా క్స్ లతోనే తో జీతాలు తీసుకు నే అధికారులు ప్రజలకు నిష్ప క్షపాతంగా సేవలందించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. ప్రజలు ఓట్లు వేస్తేనే ప్రభుత్వాలు ఏ ర్పడతాయని అలాంటప్పుడు ప్రజల కోసం పనిచేయాలే త ప్ప ఏ








రాజకీయ పార్టీకి, నాయ కుని కోసం పని చేయవద్దని పే ర్కొన్నారు. ఆదిలాబాద్ జెడ్పీ సమావేశ మందిరంలో శనివా రం నిర్వహించిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, ఇంది రమ్మ ఇండ్ల ప్రోసెడింగ్ కాపీల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ అర్బన్ మండలం లో 85, రూరల్ లో 205, మావ ల మండలంలో 48 మంది లబ్ది దారులకు ఇండ్ల నిర్మాణ ప్రొసె డింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పా యల్ శంకర్ మాట్లాడుతూ రాష్ట్రం నుండి పేదల ఇళ్ల కో సం ఎన్ని ప్రతిపాదనలు వచ్చి నా వాటిని మంజూరు చేసేందు కు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. రాజకీ య పార్టీలు, ప్రభుత్వాలు, నా యకులు వస్తుంటారు పోతం టారని, కానీ ఉద్యోగం సాధించి న తర్వాత పదవి విరమణ పొందే వరకు ప్రభుత్వ ఉద్యోగి ప్రజల కోసం పనిచేయాలని కో రారు. ప్రభుత్వం అంటేనే ప్రజ లని, ప్రజల నుండి వచ్చే టాక్స్ ల రూపంలో వచ్చే నిధులతోనే సంక్షేమ పథకాలు అమలు అ వుతాయని అన్నారు. కావున రాజకీయాలతో సంబంధం లే కుండా చిట్ట చివర ఉన్న పేద లకు సంక్షేమ పథకాలు అందిం చే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. ఇప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సైతం నెరవేరుతాయ ని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# బుద్ధుని శీలమార్గం ఉన్నత స్థానానికి చేస్తుంది

వాంకిడి,ఆగస్టు 23(ప్రజాజ్యోతి)

వాంకిడి బుద్ధులవారు చూపించిన పంచశీల మార్గాలను ఆచరించిన ప్రతి ఒక్కరిని ఉన్నత స్థానానికి చేరుతుందని నిజామాబాద్ కు చెందిన బౌద్ధ గురూ బంతే బుద్ధ శరన్ అన్నారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలోని భీమ్ నగర్ లో నిర్వహించిన సామాజిక కార్యక్రమంలో పాల్గొని ఆయన బుద్ధిని శీలమార్గాలను ప్రబోధించారు. నేటి ఆధునిక ప్రపంచంలో మనిషి అనేక ఒత్తిడికు గురవుతున్న సందర్భంగా శీలమార్గాలను పాటించడం వల్ల ఒత్తిడి దూరమై ప్రశాంత జీవనం కలుగుతుందని ఆయన అన్నారు. పంచశీలలు పాటించిన వ్యక్తి నడుస్తుంటే పంచభూతాలు దిక్కుల నుండి సైతం స్వాగతం పలుకుతాయని, కరుణ, దయ, వాత్సల్యం , లాంటివి నేటి గజిబిజి ప్రపంచంలో మనిషి నుండి దూరమైనాయని వాటిని తిరిగి పొందగలిగితే జీవితం సాఫల్యం అవుతుందా జీవితం సాఫల్యం అవుతుందని బోధించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ (అశోక్ బోధి), భౌద్ధ చారులు సఖ్య మహా కషప్,చైతన్య బోధి,రామ బాయి మహిళా మండలి అధ్యక్షురాలు గంగు బాయి కోబ్రగడే, అంబేద్కర్ సంఘం నాయకులు అరుణ్ కుమార్,మహిళా మండలి జిల్లా కార్యదర్శి వాణి, సభ్యులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలి

మంచిర్యాల, 23, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలను నిర్వహించాలని ఉన్నతాధికారుల సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి సిహెచ్ చిరంజీవి కోరారు . తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి అండ్ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు శనివారం సింగరేణి యాజమాన్యం సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని గంగిపల్లి గ్రామంలో గల గ్రామపంచాయతీ భవనంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈడి ఎస్టిపిపి సిహెచ్ చిరంజీవి పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ, దీని ద్వారా గ్రామ ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని, తద్వారా ముందస్తుగా వ్యాధి నివారణ చర్యలు చేపట్టవచ్చని అన్నారు. అనంతరం డా. రవీందర్ మాట్లాడుతూ, ఈ వైద్య శిబిరం లో గ్రామ ప్రజలు పరిక్షలు చేయించుకున్నారని, వారికీ మందులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) డి కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ , ఎస్వోటు ఈడి కే వెంకటయ్య , డా. రవీందర్ , ఎస్టిపిపి హాస్పిటల్ సిబ్బంది, సీనియర్ ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ రెడ్డి , గంగిపల్లి పంచాయితీ సెక్రెటరీ సత్యనారాయణ , ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# బిజెపి ఆధ్వర్యంలో ఘర్ ఘర్ బీజేపీ - హర్ ఘర్ బీజేపీ కార్యక్రమం...

కాసిపేట ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)

కాసిపేట మండలం లోని ధర్మారావుపేట గ్రామంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బీజేపీ మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ధర్మారావుపేట నాయకులు ముత్యాల నవీన్ తో ఘర్ ఘర్ బీజేపీ – హర్ ఘర్ బీజేపీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనీ ఉద్దేశించి భాజపా కాసిపేట మండల అధ్యక్షులు సూరం సంపత్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి చేస్తున్న సేవలను గూర్చి, కేంద్ర ప్రభుత్వ పథకాలను గూర్చి వివరిస్తూ, గ్రామ సౌభాగ్యం బీజేపీ తోనే సాధ్యపడుతుందని అని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి దేవనూర్ సంతోష్ , బిజెపి నాయకులు రమేష్ , కిరణ్ బూత్ కమిటీ సభ్యులు సాయి, అక్షయ్ ,నరేష్, ప్రదీప్, సిద్ధు అంజు, తిరుపతి, పృధ్వి ,సందీప్, సతీష్, ఆదిరాం , మహేష్, రవి కిరణ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# కీలక ఖనిజాల అన్వేషణ టెండర్ ను సింగరేణి దక్కించుకోవడం శుభ పరిణామం

## సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్



**మంచిర్యాల, 23, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

కీలక ఖనిజాల అన్వేషణ టెండర్ ను సింగరేణి దక్కించుకోవడం శుభ పరిణామమని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు అన్నారు . యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ ల నాయకత్వాన శనివారం చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాంని కలిసి ఈ గనులు దక్కుటకు కృషిచేసినందుకు ఆయనను అభినందించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ ప్రాంతంలో బంగారం రాగి, ఖనిజ సంపద ఉండటం వల్ల ఆ గనుల అన్వేషణ కొరకు ఈనెల 13, 14, 15 తేదీలలో కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ ద్వారా టెండర్ ప్రక్రియ నిర్వహించింది. వందలాది కంపెనీలు ఈ గనుల అన్వేషణ లైసెన్సును దక్కించుట కొరకు పోటీ పడగా నిపుణులైన మన అధికారుల బృందం సమయస్ఫూర్తిగా వ్యవహరించి ఈ గనుల లైసెన్సును పొందిందని, ఈ గనుల లైసెన్సు పొందటం మూలంగా త్వరలోనే సింగరేణి అన్వేషణ విభాగం ద్వారా బంగారం రాగి గనుల అన్వేషణ జరుగుతుందని, తద్వారా ఈ గనులను ఎవరు దక్కించుకున్నా ఆ సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించే రాయల్టీ మొత్తం నుంఛి సింగరేణి సంస్థకు ఆ గనులు ఉన్నంతవరకు 37.75 శాతం రాయల్టీని చెల్లించుతుందని తెలిపారు . అలాగే తర్వాత జరిగిన సిఎండి తో సమావేశంలో ఈ సంవత్సరం వచ్చిన లాభాల నుంఛి బొగ్గు గని కార్మికులకు 35 శాతం లాభాల వాటాను వెంటనే చెల్లించాలని కోరగా సిఎండి కూడా స్పందించి త్వరలోనే ఈ వాటాను కార్మికులకు చెల్లించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు . గత నెలలో రిఫరల్ ఉద్యోగులకు మెడికల్ బోర్డు నిర్వహించి చాలా తక్కువ మందిని ఇన్వాల్యుడేషన్ చేశారని, ఈ విషయంలో కార్మికులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని, అలా కాకుండా ప్రతి నెలలో బోర్డు నిర్వహించి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఉద్యోగిని ఇన్వాల్యుడేషన్ చేయాలని కోరినట్లు నాయకులు తెలిపారు. ఈ విషయాన్ని కూడా సమీక్షించి ప్రతి నెలలో మెడికల్ బోర్డు నిర్వహిస్తూ అర్హులైన ప్రతి వారికి అనుఫిట్ సౌకర్యం కల్పిద్దామని తెలియజేశారన్నారు . త్వరలో ఇల్లందు ఏరియాలో ప్రారంభం అవుతున్న కెఓసి గనికి సంబంధించిన ప్రాంత వాసులకు పునరావాస ప్యాకేజీ వారికి అనుకూలంగా అమలు చేస్తూ యాజమాన్యమే ఈ గనిని నడపాలని కోరామని, త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తి చేసి కేఓసి ఓపెన్ కాస్టును అందుబాటులోకి తెస్తామని చైర్మన్ తెలిపారన్నారు . ఈ రోజు .చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ని కలిసిన బృందంలో వాసిరెడ్డి సీతారామయ్య , అధ్యక్షులు, కొరిమి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి, మిర్యాల రంగయ్య అదనపు ప్రధాన కార్యదర్శి, కే. సారయ్య, కే వీరభద్రయ్య ముస్కె సమ్మయ్య డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు అఫ్రోజ్ ఖాన్ , కాంట్రాక్ట్ కార్మిక సంఘం బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శులు ఉన్నారు.

# ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్యే ఆరోగ్యం కోసం కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు...



**వాంకిడి,ఆగస్టు 23(ప్రజాజ్యోతి )**

మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పేరు మీద వాంకిడి కేంద్రం లోని శివాలయం వాంకిడి మండల అధ్యక్షులు నారాయణ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు మరియు అర్చన చెయ్యడం జరిగిందిలి. అనంతరం మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నీ కాపాడుకుంటూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో కాంగ్రెస్ కార్యకర్తలకు.మనో ధైర్యం నింపిన వ్యక్తి ప్రేమ్ సాగర్ రావు అని అన్నారు ఆయన ఆరోగ్యంతో ఉండాలని నిండు నూరేళ్ళు ఆయుష్షు ఉండాలని ఆ దేవున్ని మనసారా కోరుకుంటూ పూజలు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురునులే నారాయణ పట్టణ అధ్యక్షులు మండొకర్ అనిల్ యూత్ అధ్యక్షులు ప్రశాంత్ కిసాన్ సెల్ అధ్యక్షులుబొట్టుపల్లి జైరాం. జబోరే గణేష్ మాజీ పాక్స్ చైర్మన్ దాదజి,సీనియర్ నాయకుడు గుండయ్య బీసీ సెల్ అధ్యక్షులు బెండరే కృష్ణ మాజీ ఉప సర్పంచ్ సెల్వట్కార్ పెంటు, నాయకులు జాడే సోమ,పంద్రం ప్రవీణ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు పలు సూచనలు చేసిన ఎంపీడీవో... బేజ్జూర్

**ఆగష్టు23(ప్రజా జ్యోతి):**

మండలంలోని రెబ్బెన గ్రామంలో శనివారం ఇందిరమ్మ లబ్ధిదారులకు అవగహన కార్యక్రమం నిర్వహించారు.ఈ నేల అఖరు తేది లోపు ఇందిరమ్మ ఇల్లు బేస్మెంట్ త్వరగా పురోగతి చేయలి.వాటికి లక్షరూపాయలు విడుదల చేస్తారని తేలిపారు.లబ్దిదారులు పలు సమస్యలను ఎంపిడివోకు తెలిపారు.స్పందించి పలు సూచనలు వివరించారు.ఈకార్యక్రమంలోమండలపంచాయతిఅదికారి.గౌరిశంకర్.అదనపుకార్యక్రమ అదికారి .రాజన్న.పంచాయతికార్యదర్శిసాయినాథ్.ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# నవభారత సాక్షరత కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలి

**..జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య**

మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 23 ప్రజా జ్యోతి:

జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వయోజన విద్య కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య లతో కలిసి మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కొరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఉల్లాస్- నవభారత్ సాక్షరత కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాలు ఆ పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి వారికి ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్యతో పాటు కీలక జీవన నైపుణ్యాలు, ఆర్థిక అక్షరాస్యత అందించడం జరుగుతుందని తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని మండల స్థాయిలో విజయవంతం చేసే విధంగా మండల విద్యాధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు చౌదరి, సత్యనారాయణ, డి.ఆర్.పి.లు జనార్దన్, సుమన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సులబ్ కాంప్లెక్ లేక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

ఆగస్టు 23 ప్రజాజ్యోతి

తాండూర్ మండలం లోనీ కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం సంత దగ్గర సులబ్ కాంప్లెక్ నిర్మాణం కొరకు %వీూణూ% కి వినతి పత్రం అంద చేసిన బీజేపీ నాయకులు కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శనివారం సంత సమీపంలో సులబ్ కాంప్లెక్ కి అనుమతి వచ్చింది.నిధులు కూడా మంజూరు అయినవి.నిర్మాణం కోసం ముగ్గు పోసి అక్కడికే వదిలేశారని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దుడపాక భరత్ కుమార్ మండిపడ్డారు. గత కొన్ని సంవత్సరాలుగా శనివారం సంతకు వచ్చె చుట్టూ పక్కల మండలాల ప్రజలు, పలు గ్రామాల ప్రజలు కూరగాయలు అమ్మే వారికి చాలా ఇబ్బంది కరంగా ఉందని వాటిని వెంటనే నిర్మించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాము. కార్యక్రమంలో తాండూర్ మండల ప్రధాన కార్యదర్శులు మామిడి విఘ్నేష్, పుట్ట కుమార్, ఉప అధ్యక్షులు రేవెల్లి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రామగౌని మహీధర్ గౌడ్, ఎక్స్ వార్డ్ మెంబర్ బీజేపీ సీనియర్ నాయకులు ఉప్పుట్ల దుర్గాచరణ్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి అరికెల శంకర్, 126 బూత్ అధ్యక్షులు సలాది శ్రీకాంత్ , యువమోర్చా కార్యకర్త రెవెల్లి లింగమూర్తి పాల్గొన్నారు....



# బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి

**రెబ్బెన ప్రజా జ్యోతి న్యూస్**

రెబ్బెన గ్రామ వాస్తవ్యులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కనగాల మాణిక్య రావు ఇటీవలే అనారోగ్యానికి గురై బాధపడుతూ ఇంట్లో చికిత్స పొందుతున్న విషయం ఫోన్ ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే గోవలక్ష్మి వెంటనే ఈరోజు వారి నివాసానికి వెళ్లి అతని యోగక్షేమాలు తెలుసుకొని, తొందరగా కోలుకోవాలని పరామర్శించారు అనంతరం ఎమ్మెల్యే కోవలక్ష్మి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పి, ఎల్లప్పుడూ టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా నిచ్చారు, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కర్నాదం సంజీవ్ కుమార్, వైస్ చైర్మన్ రంగు మహేష్ గౌడ్, రెబ్బెన మాజీ ఉపసర్పంచ్ హౌ మెనీ శ్రీధర్, మాజీ తక్కలపల్లి ఎంపిటిసి సంఘం శ్రీనివాస్, మాధవాయిగూడ మాజీ సర్పంచ్ విలాస్, కుంట మాజీ సర్పంచ్ బుర్సా పోచ మల్లు, బి ఆర్ ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ వినోద్, బట్టి ప్రభాకర్, మాజీ వార్డ్ మెంబర్ ఆదె హనుమంతు గోవర్ల రాజేష్, శివరాం, బాబాయ్ సయ్యద్ అఫ్రో జో అలీ, ఉభేదు లా తదితరులు పాల్గొన్నారు.

## దహేగం పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీలో6 పశువులను అక్రమం గా తరలిస్తున్న నలుగు రిని పట్టుకొని కేసు నమోదు చేసామని జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, చట్ట విరుద్ధ ఇలాంటి కార్య కలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ హెచ్చరించారు

**దహేగాంబీఆగస్టు 23, ప్రజా జ్యోతి న్యూస్ః**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో తనిఖీలో భాగంగా ఎస్సై రాజు,హెడ్ కానిస్టేబుల్ మహమూద్,పోలీసులు విజయ్, మధు, రమేష్, స్పెషల్ పార్టీ కానిస్టేబుల్స్ సాయి, తంషీర్ ఖాన్, రాజశేఖర్ లతో కలిసి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రానా ప్రతాప్ దహేగాం మండలంలోని లగ్గావన్ ఎక్స్ రోడ్డు, వద్ద ఈరోజు ఉదయం తనిఖీ చేపట్టగా అట్టి సమయంలో బొలెరో వాహనం నంబర్: టీఎస్ 18 టీ 1439 లో 6 పశువు లను అక్రమంగా రవాణా చేస్తూన్న నలుగురు వ్యక్తు లను పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు.పట్టుబడిన వారిలో ఇలియాస్ తండ్రి నవాబ్ ఖురేషి నివాసం బిలులీ,మహా రాష్ట్ర, మొహమ్మద్ రహ్మాత్ తండ్రి అబ్బాస్ నివాసం ఇంద ల్వాయి,నిజామాబాద్,షకీల్ ఖురేషి తండ్రి ఇబ్రాహీం నివాసం కొండల్వాయి, మహారాష్ట్ర,ఫరీద్ తండ్రి నవాబ్ ఖురేషి, నివాసం బిలులీ, మహారాష్ట్ర వీరి పై దహేగం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి బొలెరో వాహనాన్ని జాప్తి చేసి పోలీసులకు అప్పగించడం జరిగిందని ఎస్పీ కాంతిలా ల్ పాటిల్ అన్నారు.అనం తరం జిల్లా ఎస్పీ కాంతి లాల్ పాటిల్, మాట్లాడు తూ!జిల్లా పరిధిలో అక్రమ కార్యకలాపాలు,ముఖ్యం గా పశువుల అక్రమ రవా ణా, స్మగ్లింగ్, గ్యాంబ్లింగ్ మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరూ చట్టాన్ని అతిక్రమిం చేందుకు ప్రయత్నిస్తే కఠిన శిక్ష తప్పదని హెచ్చరించా రు.ఈ దాడిలో పాల్గొన్న సిబ్బంది:టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ , ఎస్ఐ రాజు, హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుల్స్ విజయ్, మధు, రమేష్, స్పెషల్ పార్టీ కానిస్టేబుల్స్ సాయి, తమ్షీర్ ఖాన్, రాజశేఖర్.



# ముఖ్యమంత్రి గారూ ..బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయండి సారూ ..!

### బీసీ హక్కుల పోరాట సమితి

### ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డుల పంపిణీ

**మంచిర్యాల, 23, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ల పంపిణీ కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు చేపట్టారు . మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గరలోని ప్రధాన తపాలా కార్యాలయం లో బిసి డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పోస్ట్ కార్డులు వేస్తూ నాయకులు మాట్లాడారు . ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో మేము అధికారంలోకి వస్తే స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచి వాటిని ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరిస్తామని తెలిపారని అన్నారు .మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధతతో కూడిన మహాత్మా జ్యోతిబాపూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని , ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్ మెయింటెనెన్స్ కాంట్రాక్ట్స్ లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని, ఐదేళ్లలో బీసీ సంక్షేమానికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని,ఎంబీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెడతామని, అన్ని జిల్లా కేంద్రాల్లో 50 కోట్లతో ప్రొఫెసర్ జయశంకర్ పేరుతో బిసి భవనాలు నిర్మిస్తామని హామీలను నిలబెట్టు కోవాలని ముఖ్యమంత్రిని పోస్టు కార్డు ల ద్వారా కోరారు . ముఖ్య మంత్రి గారు ..! మీరు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 20 నెలలు అవుతున్న ఏ ఒక్క హామీని అమలు చేసిన దాఖలాలు లేవన్నారు.కేవలం బీసీల ఓట్లను దండు కోవడా నికి మాత్రమే బీసీలకు అనేక హామీలు ఇచ్చారని భావిస్తున్నామన్నారు . ఇప్పటికైనా బీసీ డిక్లరేషన్ హామీలను తూచా తప్పకుండా నూటికి నూరు శాతం అమలు చేయాలని కోరారు . లేనిపక్షంలో ఈ అంశాన్ని బిజీ సమాజం ముందుకు తీసుకువెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ముందట ఎండగడతామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, , బీసీ సంఘాల రాష్ట్ర నాయకుడు గజెల్లి వెంకటయ్య ,సీనియర్ న్యాయవాది కర్రె లచ్చన్న, తుల మధుసూదన్,అశోక్ వేముల, కీర్తి బిక్షపతి, అంకం సతీష్, రామిళ్ళ నరేందర్ న్యాయవాది, ఆరెందుల రాజేశం, రాగి రాజేష్, దగ్గురి రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు వైద్యులు అప్రమత్తంగా ఉండాలి - జిఎం దేవేందర్..



**మందమర్రి , ఆగష్టు 23( ప్రజాజ్యోతి):**

మందమర్రి బొగ్గు గనుల్లో రక్షణ, ఆసుపత్రుల్లో వైద్యం సరిగ్గా అందిన రోజు కార్మికుల జీవితం ఆనందమయం అని ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ అన్నారు. ఏరియాలోని కేకే వన్ డిస్పెన్సరీ కేంద్రంగా శనివారం జరిగిన ప్రశంసాపత్రాలు అందజేసే కార్యక్రమంలో జిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం దేవేందర్ మాట్లాడుతూ గని స్థాయిలో అధికారులు కార్మికుని రక్షణ కోసం, ఆసుపత్రుల్లో వైద్యులు ఆరోగ్యం కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. గని కార్మికులు కష్టపడి పనిచేస్తున్నారని అనారోగ్యంతో ఆసుపత్రికి వస్తే మెరుగైన వైద్యం అందించాలని అందులో నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అందరూ కష్టపడి పనిచేసి మంచిపేరు తీసుకురావాలని కోరారు. కార్మికుల వైద్య సమాచారంతో కూడిన సుమారు 40 వేల పత్రాలను హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టమ్ లోనికి అప్లోడ్ చేసిన కాంట్రాక్ట్ సిబ్బంది స్టాఫ్ నర్స్ నక్క సుష్మ, నడిమెట్ల సాహిత్య (జనరల్. అసిస్టెంట్) లకు ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (సివిల్) రాములు నాయక్, సీనియర్ పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్, మెడికల్ సూపరింటెండెంట్ నాగేశ్వారారావు, వైద్యురాలు శైలజ, శ్రీజ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ లో విలీనం అయిన గ్రామాల కాంట్రాక్టు కార్మికులకు 17 వేల 6 వందల వేతనం చెల్లించాలి

**మంచిర్యాల, 23, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల కార్పొరేషన్ లో విలీనం అయిన గ్రామాల కాంట్రాక్టు కార్మికులకు 17 వేల .6 వందల వేతనం చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం మంచిర్యాల గౌరవ అధ్యక్షుడు దేవి సత్యం కోరారు .ఈ మేరకు తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ శానిటరీ ఇన్స్పెక్టర్ బి.రాజమనోహర్ ను అయన చాంబర్ లో కలసి శనివారం వినతి పత్రం ఇచ్చారు మంచిర్యాల కార్పోరేషన్లో విలీనం అయిన 5 గ్రామాలు అనగా నర్సింగాపూర్, గుడిపేట్, సంనూర్, ముతల, వేంపల్లి లలో పని చేస్తున్న కార్మికులకు వేతనాలతో పాటు ఈపిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను వెంటనే కల్పించాలన్నారు.ఇక మంచిర్యాలలో పనిచేస్తున్న కార్మికులకు గత నెల నుంచి ఈపిఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, 60 ఏళ్ళు నిండిన మరియు అనారోగ్యం బారిన పడిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులలో ఒకరిని ఉద్యోగ అవకాశం ఇప్పించి. ఈపిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని, వర్షాకాల దృష్ట్యా సగం కార్మికులకు మాత్రమె రైన్ కోట్ లు ఇచ్చారని , మిగిలిన కార్మికులకు అందరికి కూడా రైన్ కోట్ లు మరియు యూనిఫామ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు దేవి సత్యం తో పాటు కోకిల శ్రీనివాస్, ఆవునూరి గోపాల్ దాసరి సుమన్, చిప్పకుర్తి అశోక్, ఆత్మకూరు మల్లేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఎర్ర గుంట చెరువును పునరుద్ధరించాలి



**బెల్లంపల్లి ఆగస్టు23 (ప్రజాజ్యోతి)**

బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయితీలోని ఎర్రగూడెం చెరువును వెంటనే పునరుద్ధరించాలని రైతు, కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ కు వారు వినతిపత్రం అందించారు. చెరువు ధ్వంసం కావడంతో రైతులు, మత్స్యకారులు ఉపాధి కోల్పోతున్నారని నాయకులు మన్ రామ్ సింగ్, వాంఖ్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# వినాయక మండపాల వద్ద రక్తదాన శిబిరాలు నిర్వహించాలి.

## ...కాసర్ల శ్రీనివాస్ తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు

**మందమర్రి టౌన్ ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):**

మంచిర్యల జిల్లా వ్యాప్తంగా ఉన్న వినాయక మండపాల వద్ద యువజన సంఘాలతో భక్తులతో పలు సేవా సంస్థలతో రక్తదాన శిబిరాలు నిర్వహించి మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో వైద్యం పొందుతున్న తలసేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల కొరకు రక్తదాన శిబిరాలు నిర్వహించి ప్రాణభిక్ష పెట్టాలని శనివారం కాసర్ల శ్రీనివాస్ తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు తలసేమియా వ్యాధిగ్రస్తుల తరపున కోరారు. మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో 822 మంది రక్తం ఎక్కించుకుంటూ వైద్యము పొందుచున్నారు వీరందరికీ రక్తము దొరకటం లేదని బ్లడ్ బ్యాంకులో రక్త నిలువలు లేకుండా పోయినవి కావున ఈ వ్యాధిగ్రస్తులు రక్తం దొరకక మృత్యువతో పోరాడుతున్నారు వీరందరికీ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ఉచితంగా రక్తం ఎక్కించుకుంటూ వైద్యము చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీలకు, కిడ్నీ డయాలసిస్ పేషెంట్లకు, రక్తహీనత కలవారికి, అత్యవసర ఆపరేషన్లు చేసుకునే వారికి రక్తం అవసరం ఉన్న ప్రతి పేషెంట్ కు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు మాత్రమే వీరందరికీ రక్తము ఉచితంగా అందించే జిల్లా వ్యాప్తంగా ఏకైక బ్లడ్ బ్యాంకు రెడ్ క్రాస్ సొసైటీ మాత్రమే అని తెలియజేస్తున్నాము కావున వినాయక మండపాలు నిర్వహించే యువజన సంఘాలు పలు స్వచ్ఛంద సేవా



సంస్థలు వారు రక్తదాన శిబిరాలు నిర్వహించి తలసేమియా వ్యాధిగ్రస్తులను ప్రభుత్వ ఆస్పటల్ వారిని రక్తదాన శిబిరాలు నిర్వహించి ఆదుకోవాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ కోరారు.

# తెలంగాణ రాష్టనికి విద్యాశాఖ మంత్రిని నియమించాలి

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు ఎస్. రజినీకాంత్, టి. నాగరాజు

**మంచిర్యాల, 23, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**



తెలంగాణ రాష్టనికి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష -కార్యదర్శి ఎస్. రజినీకాంత్, టి. నాగరాజు లు డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), మంచిర్యాల జిల్లా కమిటి ఏర్పాటు చేసిన సమరభేరి జీపు జాత ముగింపు సభకు రాష్ట్ర అధ్యక్ష-కార్యదర్శులు ఎస్.రజినీకాంత్,టి. నాగరాజు హాజరు అయ్యారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, ఇవి పెండింగ్ లో ఉన్నందున, పేద మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదువు కోలేకపోతున్నారని అన్నారు . ప్రైవేట్ కాలేజీలలో చేరి విడుదల కానందువలన కొన్ని యాజమాన్యాలు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాలేదు కనుక విద్యార్థులే ఆ డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకోవాలని నిబంధనలు పెడుతున్నారని, నేటి వరకు కూడా మంచిర్యాల జిల్లాలో ప్రైవేట్ కళాశాల యాజమాన్యలు విద్యార్థుల సర్టిఫికెట్స్ కోసం తల్లిదండ్రులను, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తిచేసుకుని డబ్బులు కట్టలేక పై చదువులు చదవలేక విద్యని మధ్యలోనే వదిలేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, కనుక పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తెలంగాణ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . మంచిర్యాల జిల్లా ఉన్నత విద్యావ్యవస్థ బలోపేతని కోసం ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలనీ, బెల్లంపల్లి నియోజకవర్గంలో ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలనీ, చెన్నూర్ నియోజకవర్గంలో ఎస్సి కుటుంబాలు ఎక్కువగా ఉన్నప్పటికి ఎస్సి బాలిక, బాలుర హాస్టల్ లేదని, తక్షణమే వాటిని కటించాలని కోరారు . అదేవిధంగా బెస్ట్ అవైలబుల్ స్కీం ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం తీసుకొచ్చిన పథకానికి కూడా సరైన నిధులు కేటాయించడం లేదని ఆ నిధులను కూడా విడుదల చేయాలన్నారు . అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలలో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సరైన గదులు లేక ఒకే గదిలో చదువుకోవడం( క్లాస్ రూమ్) పడుకోవడం (డార్మెంటరీ) సరైన ఆట స్థలాలు, బాత్రూముల సౌకర్యాలు లేక అనేక ఇబ్బందుల మధ్య విద్యార్థులు చదువుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు . కావున గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి. రాష్ట్రంలో అనేక ఎస్సి,, ఎస్టి , బిసి సంక్షేమ హాస్టల్స్ అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, సొంత భవనాలు నిర్మించాలని, శిధిలావస్థలో ఉన్న సంక్షేమ హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించాలన్నారు . ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులు రెండు లేదా మూడు మండలాల నుంఛి వచ్చి చదువుకుంటున్నారని, దూర ప్రాంతాల నుండి వస్తున్నందు వలన లంచ్ బాక్స్ తీసుకురాలేక పోతున్నారని, కావున ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని, విద్యా రంగంలో ఉన్న ఈ సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో కనీస 30 శాతం విద్యారంగానికి కేటాయించాలన్నారు .విద్యా రంగంలో ఉన్న సమస్యలు చెప్పుకోవడానికి రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రిని లేని పరిస్థితి కాబట్టి , తక్షణమే రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), మంచిర్యాల జిల్లా కమిటి డిమాండ్ చేస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శ్రీకాంత్, అభినవ్,సహాయ-కార్యదర్శి నిఖిల్,యాత్ర బృందం నాయకులు నిక్షిత, సాయి వర్షిణి,ప్రదీప్, హర్షవర్ధన్, ప్రతీక్, రాంచరణ్,సాయి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిరోధానికి కఠిన చర్యలు అవసరం

**బెల్లంపల్లి ఆగష్టు 23(ప్రజాజ్యోతి)**

ప్రజాస్వామ్య వ్యవస్థను పట్టి పీడిస్తున్న అవినీతి భూతం సామాన్య ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తోంది. చిన్న పని కావాలన్నా, ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలన్నా లంచం ఇవ్వక తప్పడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, స్థానిక సంస్థల్లో ఈ అవినీతి ప్రబలంగా ఉందని, పారదర్శకత పూర్తిగా కొరవడిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏ స్థాయిలోనూ తగ్గని లంచగొండితనంప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీసు విభాగం, భూముల రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, స్థానిక పంచాయతీలు, మున్సిపాలిటీలు... ఇలా ప్రతిచోటా లంచం సంస్కృతి పాతుకుపోయింది. ఒక పని జరగాలంటే, అది నిబంధనల ప్రకారం ఉన్నప్పటికీ, డబ్బు ముట్టజెప్పనిదే ఫైలు కదలని పరిస్థితి నెలకొంది. ఈ కారణంగా సామాన్య ప్రజలు తమ హక్కులను, పథకాలను పొందడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అడపాదడపా దాడులు చేసి కొందరు అధికారులను పట్టుకుంటున్నప్పటికీ, అది కేవలం పైపైన చర్యలేనని, లోతుగా పాతుకుపోయిన వ్యవస్థను కదిలించడంలో విఫలమవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అవినీతిని అరికట్టడానికి ఉన్న చట్టాలు కూడా బలహీనంగా ఉన్నాయని, నిందితులకు తగిన శిక్షలు పడడం లేదని ప్రజలు అంటున్నారు. అవినీతికి ఆర్థిక, సామాజిక కారణాలుఅవినీతి అనేది కేవలం లంచం ఇవ్వడం, తీసుకోవడం మాత్రమే కాదు. అది వ్యవస్థలోని లోపాలకు, పారదర్శకత లేకపోవడానికి, జవాబుదారీతనం లేకపోవడానికి ప్రతీక. ప్రజలలో అవగాహన లోపించడం, చట్టాల గురించి తెలియకపోవడం కూడా అవినీతికి కారణాలుగా మారుతున్నాయి. కొంతమంది ప్రజలు తమ పనులను త్వరగా చేయించుకోవడానికి స్వచ్ఛందంగా లంచం ఇవ్వడం కూడా దీనికి దోహదపడుతుంది. అవినీతి వల్ల ఆర్థిక అసమానతలు పెరుగుతాయి, ప్రభుత్వ పథకాల లబ్ధి పేదలకు చేరదు, అభివృద్ధి పనులు కుంటుపడతాయి. ప్రజలలో వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లి, నిరాశ, నిస్పృహలు పెరుగుతాయి.

పోరాటాలు, పరిష్కారాలు

అవినీతి రహిత సమాజం కోసం ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ఉద్యమిస్తున్నాయి. సమాచార హక్కు చట్టం (%=×%) వంటి సాధనాలను ఉపయోగించి పారదర్శకతను పెంచాలని ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వాలు కూడా అవినీతిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

లి కఠిన చట్టాల అమలు: అవినీతిపరులకు కఠిన శిక్షలు పడేలా చట్టాలను రూపొందించి, అమలు చేయాలి.

లి సాంకేతికత వినియోగం: ప్రభుత్వ కార్యకలాపాల్లో సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించి మానవ ప్రమేయాన్ని తగ్గించడం ద్వారా అవినీతిని అరికట్టవచ్చు.

లి ప్రజలలో చైతన్యం: లంచం ఇవ్వడం, తీసుకోవడం రెండూ నేరమేనని ప్రజలకు అవగాహన కల్పించాలి.

లి జవాబుదారీతనం: ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులలో జవాబుదారీతనాన్ని పెంచడానికి పటిష్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. ప్రస్తుతానికి, అవినీతి అనేది ఒక పెద్ద సమస్యగా మిగిలిపోయింది. కానీ, ప్రభుత్వాలు, ప్రజలు కలిసికట్టుగా కృషి చేస్తేనే దీనిని నిర్మూలించడం సాధ్యమవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యంతో తిరిగి రావాలని ప్రత్యేక పూజలు



**మంచిర్యాల, 23, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో నిమగ్నమవడానికి మంచిర్యాల వస్తున్న సందర్భంగా. శనివారం పట్టణం లోని ప్రముఖ విశ్వనాథ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే పూర్తి ఆయురారోగ్యాలతో ఉండాలని భగవతుణ్ణి ప్రార్థించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మహిళా నాయకురాళ్ళు, మాజీ ప్రతినిధులు పాల్గొన్నారు .

# మంచిర్యాల జిల్లాలో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయి

**ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదు**

**మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి**

**మంచిర్యాల, 23, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల జిల్లాలోని 18 మండలాల్లో నేటి వరకు రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, కావున ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మండలాల వారిగా ఎరువుల లభ్యత వివరాలను వివరించారు. బెల్లంపల్లి మండలంలో యూరియా 29.38, డి ఏ పి 30.4, కాంప్లెక్స్ 173.3 ఎన్. ఎన్ పి 35.25 మొత్తం మండలంలో 270.68 శాతం ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా కాజీపేట మండలంలో యూరియా 28.44, బిజెపి 26.6, ఎం %శీ%. పి. 0.55,, కాంప్లెక్స్ 158.8, ఎన్ ఎన్ పి 2, తాండూరు మండలంలో యూరియా 25.29, డి ఎ పి 18.4, ఎం ఓ పి 1.75, కాంప్లెక్స్ 295.85, ఎన్ ఎన్ పి 13.7, చెన్నూరు మండలంలో యూరియా 19.63, డి ఎ పి 136.45, ఎం ఓ పి 61.35, కాంప్లెక్స్ 295.85, ఎన్ ఎన్ పి 13.7 ఎరువులభ్యతగా ఉన్నాయన్నారు. భీమారం మండలంలో యూరియా 75.465, డి ఏ పి 33.8, ఎం ఓ పి 19.7, కాంప్లెక్స్ ఎరువులు 119.1, ఎన్ ఎన్ పి 15.7, జైపూర్ మండలంలో యూరియా 24.807, డి ఏ పి 82.55, కాంప్లెక్స్ ఎరువులు 235.975, ఎన్ ఎన్ పి 29.9, కోటపల్లి మండలంలో యూరియా 57.105, డి ఏ పి 16.95, ఎం ఓ పి 13.1, కాంప్లెక్స్ ఎరువులు 150.3, ఇన్ ఎంపీ అడుగులు ఏమీ లేవు. అలాగే మందమర్రి మండలంలో యూరియా14.445, డి ఏ పి 11.6, ఎం ఓ పి 11.15, కాంప్లెక్స్ చెరువులు 133.05 ఎన్ ఎన్ పి 11.1, భీమిని మండలంలో యూరియా 12.15, డీఏపీ ఎం ఓ పి ఎరువులు జీరో, కాంప్లెక్స్ ఎ రువులు 72.7, ఎన్ ఎన్ పి ఎరువు జీరో, కన్నెపల్లి మండలంలో యూరియా 3.825, డి ఎ పి 1.5, ఎం ఓ పి 6.9, కాంప్లెక్స్ ఎరువులు 273.15, ఎన్ ఎన్ పి ఎరువులు 0.5 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నెన్నెల మండలంలో యూరియా 24.615, బిజెపి 15.85, ఎంఓపి 15.55 కాంప్లెక్స్ చెరువులు 25.95 ఎన్ ఎన్ పి 5, వేమనపల్లి మండలంలో యూరియా 42.075, డి ఎ పి 11.95, ఎం ఓ పి 8.6, కాంప్లెక్స్ చెరువులో 98.6, ఎన్ ఎన్ పి జీరో, మంచిర్యాల మండలంలో యూరియా 54.945, డిఏపి 23.95, ఎంఓపి 11.6 కాంప్లెక్స్ ఎరువులు 88.15, ఎన్.ఎం.పి 5. 75 అందుబాటులో ఉన్నాయని వివరించారు.

# శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలి, మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి

**గణపతి మండప నిర్వాహక సభ్యులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, అన్ని మతాల పెద్దలతో శాంతి సమావేశం**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్.,**

**మంచిర్యాల, 23, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలని, మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలని, సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దని, డీజే లకు అనుమతులు లేవని పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్.,తెలిపారు . రామగుండం పోలీస్ కమీషనరేట్ లో గణపతి నవరాత్రి




ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉన్నందున, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో మతసామరస్యం సోదర భావంతో పండుగలను నిర్వహించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల , పెద్దపెల్లి జోన్ ల పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్- ఉన్- నబీ ల పండుగ ల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ నిర్వహించారు .ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో 4786 లో మంచిర్యాల జోన్ పరిధిలో 2316, పెద్దపెల్లి జోన్ పరిధిలో 2476 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు.వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని, గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుందన్నారు. 24/7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలని, పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాంమని, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుందన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదని, అలాగే జూదాన్ని నిర్వహించరాదని, బలవంతపు చందాలు తీసుకోరాదని, గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలని, ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు. తప్పనిసరిగా విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదని, విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలని, ప్రమాదము జరగకుండా చూసుకోవాలని , విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు.విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలన్నారు. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు ఆ పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా ,అబద్దమా అని స్థానిక పోలీస్ లను అడిగి తెలుకోవాలన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100, కమీషనరేట్ కంట్రోల్ రూం 8712656597 కానీ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్య, ఆత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సిపి అధికారులను ఆదేశించారు.గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ -ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రోడ్ మ్యాప్ ను అనుసరించాలని పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసిపి ఎమ్ రమేష్, మంచిర్యాల ఎసిపి ఆర్ ప్రకాష్ జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఏ ఆర్ ఏసి పి ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, పెద్దపెల్లి సిఐ ప్రవీణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఇతర వింగ్స్ ఇన్స్పెక్టర్లు, పీస్ కమిటీ సభ్యులు, అన్ని మతల పెద్దలు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని దశల వారి ఆందోళన కార్యక్రమాలు

## తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజరెడ్డి

మంచిర్యాల, 23, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):



సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలను తీసుకోవడం జరిగిందని , సమస్యలను పరిస్కారం కోసం సెప్టెంబర్ 2 న ఛలో కొత్తగూడెం కార్యక్రమంలో అందరు పాల్గొనాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజరెడ్డి కోరారు .సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాల వివరాలను తెలిపారు. ఈ నెల 28న బొగ్గు గనులపై నల్ల బ్యాడ్జీలు ధరించి హెడ్ అఫ్ ది డిపార్ట్ మెంట్ లకు వినతి పత్రాలు , 29 న అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ లకు వినతి పత్రాలు సమర్పిస్తామని తెలిపారు . సెప్టెంబర్ 2 న సాయంత్రం 3.30 గంటలకు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు “ధర్నా” ఉంటుందని తెలిపారు . కార్మికులకు సంబంధించిన పరిష్కారం కావలసిన డిమాండ్స్ వివరాల ప్రకారం సింగరేణిలో వాస్తవ లాభాలపై 35 శాతం వాటాను ప్రకటించాలని, కార్మికులకు ఆదాయపుపన్ను ను రద్దు చేయాలని, అలవెన్స్ లపై ఆదాయపన్ను ను యాజమాన్యమే చెల్లించాలన్నారు .అనారోగ్య సమస్య లతో మెడికల్ బోర్డ్ కి వెళ్లే కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలని, 24 నెలల సర్వీస్ కాల పరిమితిని 36 నెలలకు పెంచాలన్నారు . జూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ పంపిన 50 మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డు కు పిలిచి వారందరిని అన్ ఫిట్ (ఇన్వాలిడేషన్) చేయాలన్నారు. వేలం పాట తో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గుగనులు కేటాయించాలని, సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుంఛి రావాల్సిన 43 వేల కోట్ల రూపాయల బకాయిలు వెంటనే చెల్లించాలని, కొత్త ట్రాన్స్ఫర్ పాలసీ ని రద్దు చేయాలి ట్రాన్స్ఫర్ పాలసీ పారదర్శకంగా ఉండేలా చూడాలన్నారు

# గణేష్ మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

మంచిర్యాల, 23, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):
గణేష్ మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం అయన నివాసం లో వినాయక చవితి సందర్భంగా అధికారులతో మంచిర్యాల ఎమ్మెల్యే సమీక్ష సమావేశంను నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా మంచిర్యాల నియోజకవర్గంలోని గణేష్ చతుర్థి మొదలుకొని నిమజ్జనం వరకు మండపాల వద్ద గస్తీ ఉండాలమీ, కరెంట్ కేబుల్స్ కింద ఉండే మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. శానిటేషన్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఎప్పటికప్పుడు పట్టణాన్ని శుభ్రంగా ఉంచాలని, అగ్నిపమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పొలిసు శాఖ, విద్యుత్తు శాఖ, అగ్నిమాపక శాఖ, మున్సిపల్ శాఖ, రెవెన్యూ శాఖ మరియు అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నిష్టతో పని చేయాలి,పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంచాలి



ఆసిఫాబాద్, (ప్రజాజ్యోతి) ఆగస్టు 23

ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ కెరమెరి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పలు విభాగాలను సమీక్షించారు. స్టేషన్ లోని రికార్డులు,ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు,జీడీ, చార్జ్ షీట్లు, కేస్ డైరీలు, ఇతర అధికారపత్రాలను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రత, భద్రత పరంగా అవసరమైన సూచనలు అందించారు. పెండింగ్ లో ఉన్న కేసుల గురించి ఎస్ఎచ్ఓ మధుకర్ నుంచి వివరాలు తెలుసుకొని, త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.ఎస్పి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిష్టతో పని చేయాలని, పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంచే విధంగా ప్రజలతో వ్యవహరించాలని సూచించారు.

# వాంకిడి లో ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు



వాంకిడి,ఆగస్టు 23(ప్రశజాజ్యోతి )

వాంకిడి మండల కేంద్రం లోని హనుమాన్ మందిరం లోని ఆలయ సమీపంలో పొలాల అమావాస్య సందర్భంగా బసవన్నాలనలను రైతులు.ఊరేగింపు కుంట చాలా ఘనంగా జరుపుకోవడం జరిగిందిఈ ముఖ్య అతిథిగా వాంకిడి ఎస్ ఐ డి మహేందర్ గారితో వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ గురునులే నారాయణ , పట్టణ అధ్యక్షులు శ్రీ మండొకర్ అనిల్,కిసాన్ సెల్ అధ్యక్షులు. జబోరే గణేష్ బోట్టుపల్లి జైరాం,సీనియర్ నాయకుడు మండొకర్ మల్లయ్య, గుండయ్య,గారు పాల్గొనడం జరిగింది అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల .ఆధ్వర్యం లో రైతులకు బహుమతులు ఇవ్వడం జరిగింది.



# భక్తిశ్రద్ధలతో...! రైతులకు సాగులో ములికి కట్టెకి, రక్తాన్ని ధారపోస్తూ, తోడుండే నందీశ్వరుల పొలాల అమావాస్య పండుగ

ఆసిఫాబాద్, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)

పొలాల అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా, మండలాల్లో రైతులు భకిశ్రద్ధలతో నందీశ్వరులను పూజిస్తూ, పండుగను నిర్వహించారు. రైతన్నలకు వ్యవసాయ పనుల్లో రక్త సంబంధానికి ఎక్కువగా ప్రేమకు తగ్గని



రూపాలుగా, కష్టనష్టాల్లో నిరంతరం వ్యవసాయ పనుల్లో ములికి కట్టెకు తమ రక్తాన్ని పొలాల్లో ధారపోస్తూ.. పొలం పనుల్లో రైతులకు తోడుండే మూగ జీవులైన నందీశ్వరులను కొలిచే పొలాల అమావాస్య పండుగ జిల్లా వ్యాప్తంగా జోరుగా శనివారం అంగరంగ వైభవంగా రైతులు ఘనంగా జరుపుకున్నారు.తీరొక్క పూలతో, రంగురంగుల గజ్జెలతో,కలర్లతో,రకాల కలర్ఫుల్ కన్నాలతో నందీశ్వరులను అలంకరించే, పూజించే పరికరాలను దుకాణాల్లో కొనితెచ్చుకొని,అలంకారించారు. ఉదయాన్నే నందీశ్వరులకు మంచినీటితో స్థానాలు పోసి,శరీరాన్ని శుభ్రపరచడం, ముస్తాబు చేశారు. సాయంత్రం నందీశ్వరులకు రైతన్నలు పొలాల అమావాస్య పండుగను పురస్కరించుకుని, ఉపవాసతో ముందుగా చేసిన నైవేద్యాలను, ప్రత్యేక పూజలతో నందీశ్వరులకు నైవేద్యాలను తినిపించారు. అనంతరం గ్రామాల శివారులోని హనుమాన్ దేవాలయాల్లో ముస్తాబు చేసిన నందీశ్వరులను డప్పుల సవ్వళ్లతో, భాజబజంత్రీలతో సంబరంగా ఊరేగింపుగా, ప్రదక్షిణలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. నందీశ్వరులు ఏడాదిగా పడిన కష్టాలపై పొలాల అమావాస్య పండుగ రోజున రాత్రిపూట నిద్రలో నందీశ్వరులకు శివపార్వతులతో నందీశ్వరులు తమ గోడు వెల్లబోసు కుంటాయని ఇది రైతుల అపార ఎనకటి తరాల నుంచి వస్తున్న ఆచారంగా వస్తున్నా, నమ్మకమని రైతులు తెలిపారు. ఇందుకే ఎద్దులను పొలాల అమావాస్య రోజున స్థానాలు, పూజించి, నైవేద్యాలు, పెడతామని, ఆలయాలకు తీసుకెళ్తామన్నారు. పశువుల మొర వినడానికి శివపార్వతులు,పొలాల అమావాస్య రోజున బసవన్నలకు అర్ధరాత్రి నిద్రలో వచ్చి పలకరిస్తారని,వాటి కష్టసుఖాలను ఆ శివపార్వతులు వింటారని అన్నారు. హనుమాన్ ఆలయాల గుడికి ఆ శివపార్వతులు వచ్చి నందీశ్వరుల కష్టాలను తెలుసుకుని ధివిస్తారని, రైతుల విశ్వాసం. ఈ పొలాల అమావాస్యను ప్రతి ఏటా పొలాల అమావాస్య పండగను ఎంతో ప్రతిష్టాత్మకంగా నందీశ్వరుల కష్టానికి,రైతులకు అవి చేసి పెడుతున్న ధనానికి, రుణపడి ఉంటామని, కృతజ్ఞతలతో ఈ పొలాల అమావాస్య పండుగను పశువులతో, ఎద్దుల పండుగ కావడంతో ఆనందోత్సాహాలతో జరుపుకుంటామని, రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. పొలాల అమావాస్య పర్వది నాన్ని జిల్లా వ్యాప్తంగా, మండలాల్లో రైతులు భకిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామాల్లో బసవన్నలకు రైతులు పూజలు నిర్వహించి నైవే ద్యాలను తినిపించి, ఎడ్లను అలంకరించి గ్రామాల్లో డప్పు సవ్వళ్లతో ఊరేగింపు నిర్వహించారు.దీంతో పొలాల అమావాస్య పండుగ వాతావరణం సందడి ఏర్పడింది.



## కోడిపందాల శిబిరాలపై పోలీసుల దాడి

కోడిపుంజు 900/ రూపాయల నగదు తో పాటు బైక్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు



**సిర్పూర్ టౌన్: ఆగస్టు 23, ప్రజా జ్యోతి న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గం పెంచికల్ పేట్ మండలంలోని గుంట్ల పెట్ గ్రామ శివారులో కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు అందిన పక్క సమాచారం మేరకు ఎస్సై అనిల్ కుమార్ సిబ్బందితో కలిసి వెళ్లి కోడి పందేల స్థావరం పై శనివారం దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి వద్దనుండి ఒక కోడిపుంజు, రూ. 900 రూపాయలు నగదు,1 బైక్ స్వాధీనం చేసుకొన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు.

## ట్రైనీ బీట్ ఆఫీసర్ల పర్యటన లో భాగంగా టైగర్ ట్రాకింగ్ చేస్తున్న విధానాన్ని వివరించినఇన్చార్జి ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్



**సిర్పూర్ టౌన్: ఆగస్టు 23, ప్రజా జ్యోతి న్యూస్:**

కొమురం భీం ఆశీర్వాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలో తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ 37వ బ్యాచ్ ట్రైనీ బీట్ ఆఫీసర్లు, క్షేత్ర పర్యటనలో భాగంగా సిర్పూర్ రేంజ్ లోని ఇటుకలపహాడ్ లో ప్లాంటేషన్ ను విజయ వంతం చేయడానికి తీసుకున్న చర్యలను, టైగర్ ట్రాకింగ్ చేస్తున్న విధానాన్ని ఇంచార్జ్ ఎఫ్ఆర్వో ప్రవీణ్ కుమార్ ట్రైనీ బీట్ ఆఫీసర్లకు వివరించారు. అనంతరం ప్లాంటేషన్ లో ఏర్పాటు చేసిన నీటి కుంటలను, చెక్ డ్యామ్ లను ట్రైనీ బీట్ ఆఫీసర్లు పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ గంగి రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు,బీట్ ఆఫీసం పాల్గొన్నారు.

## కోడి పందాల స్థావరంపై పోలీసుల దాడి

### - పది మంది జూదరుల అరెస్టు

**చెన్నూరు ఆగష్టు 23(ప్రజాజ్యోతి)**

కోటపల్లి మండలం కొల్లూరు గ్రామంలో గోదావరి పరివాహక ప్రాంతంలో కోడి పందాలు స్థావరాలపై శనివారం రోజున తన సిబ్బందితో దాడి చేసి పదిమంది జూదరులను అరెస్టు చేసినట్లు కోటపల్లి ఎస్సై రాజేందర్ పేర్కొన్నారు. కొల్లూరు, చెన్నూరు, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన పలువురు కోడిపందాలు ఆడుతున్నారనే ముందస్తు సమాచారం మేరకు దాడి చేశామని, దాడిలో చమత్కారి శంకర్, పాలరపు సమ్మయ్య, గగ్గూరు తిరుపతి, రమేష్, మదనయ్య, గంట రవి, తుంగపిండి శ్రీకాంత్, ఆలం చిరంజీవి, పోలోజు సుధాకర్, సదయ్య లను అదుపులోకి తీసుకోగా, మరికొంతమంది పరారీలో ఉన్నారని, వారి నుంచి నాలుగు సెల్ ఫోన్లు, రెండు కోళ్లు, 5400 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజేందర్ హెచ్చరించారు.



## తరాజు అంటేనే ధర్మం ధర్మాన్ని గెలిపించండి

**తరాజు గుర్తు అభ్యర్థి కోకిరాల సత్యపాల్ రావు**

**కాసిపేట ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)**



ఫ్యాక్టరీ మొదలుపెట్టిన అప్పటినుండి అగ్రిమెంట్లు అయ్యాయి కానీ ఇప్పటివరకు ఇలాంటి మార్పు రాలేదని తరాజు గుర్తు అభ్యర్థి కోకిరాల సత్యపాల్ రావు (చిట్టిబాబు) అన్నారు శనివారం సాయంత్రం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ అదాని ఫ్యాక్టరీ ముందు ఏర్పాటు చేసిన గేటు మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ మొత్తం మాయమైపోతున్నాయని కానీ కార్మికుల బతుకులు ఏమి మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గత పది సంవత్సరాల నుండి జరుగుతున్న తీరును కార్మికులు గమనిస్తూనే ఉన్నారని అన్నారు సూట్ కేసు రాజకీయాలకు లొంగవద్దని అన్నారు చిట్టిబాబు లోకల్ కాదని లోకల్ లో ఉండారని అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటని అన్నారు తను ఇక్కడే పుట్టి ఇక్కడే పెరగడం జరిగిందని చదువు కూడా ఇక్కడే సాగిందని తెలిపారు అవగాహన ముఖ్యమని సమస్య పరిష్కరించడం ముఖ్యమని అన్నారు ఫ్యాక్టరీకి ఆదివాసులకు విడదీయలేని సంబంధం ఉందని కాబట్టి అందరిని కలుపుకొని పోవడం జరుగుతుందని పేర్కొన్నారు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు కూడా సాధ్యమయ్యే సమస్యలు అన్ని పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని రాక్షస పాలన అంతం చేసే సమయం వచ్చిందని కార్మికులందరూ నడుం బిగించాలని అన్నారు తరాజు అంటేనే ధర్మమని ధర్మాన్ని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## బ్యాంకు స్కాంలో పది మందిపై కేసు నమోదు

**- ప్రధాన సూత్రదారి రవీందర్ కోసం గాలింపు చర్యలు**

**- వివరాలు వెల్లడించిన సీఐ దేవేందర్ రావు**

**చెన్నూరు ఆగస్టు 23(చెన్నూర్)**



చెన్నూరు ఎస్బీఐ బ్యాంకు రెండవ శాఖ స్కాంలో ప్రధాన నిందితుడు బ్యాంకు క్యాషియరే అని చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ రావు శనివారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. స్కాంలో 12కోట్ల 61లక్షల విలువ గల బంగారం, 1కోటి 10లక్షల నగదు మాయమైనట్లు బ్యాంకు అధికారులు ధ్రువీకరించి పిర్యాదు చేయగా, బ్యాంకు క్యాషియర్ నరిగే రవీందర్ తో మరో తొమ్మిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రధాన నిందితుడు రవీందర్ పరారీలో ఉండగా, ఉన్నతాధికారుల సూచనల మేరకు గాలింపు చర్యలు చేపట్టామని, అతి త్వరలోనే నిందితున్ని పట్టుకొని బ్యాంకు నుండి దోచుకెళ్లిన సొమ్మును రికవరీ చేస్తామని, అప్పటి వరకు ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఐ దేవేందర్ రావు సూచించారు.

## మహాత్మ బసవేశ్వర్ భవనాని కి నిర్మాణానికి నిధులు మం జూరు చేయాలి

**బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అడే గజేందర్ కు వినతి పత్రం**

**లింగ బలిజ లింగాయత్ కమి టీ సభ్యులు**

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 23, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లా గుడిహ త్నూర్ మండలం కోలారి గ్రా మంలో ఒక కోటి రూపాయల అంచనాతో నూతనంగా నిర్మిం చబోతున్న మహాత్మా బసవేశ్వ ర మన్మథ స్వామి భవన నిర్మా ణానికి నిధులు మంజూరు చే యాలని లింగ బలిజ లింగా యత్ కమిటీ సభ్యులు కోరా రు. శనివారం నేరేడి గొండ మం డల కేంద్రంలోని అడే గజేందర్ క్యాంప్ కార్యాలయంలో గజేం దర్ జన్మదిన శుభ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలు పుతూ మహాత్మా బసవేశ్వర చి త్రపటంతో పాటు ఆడే గజేంద ర్ కు వినతి పత్రం అంద జేశా రు. లింగాయత్ లింగ బలిజ సంఘం కమిటీ సభ్యులు లా మ్ దాడే నాగనాథ్ సొంటకి అ నంతరావు మాట్లాడుతూ మ హాత్మా బసవేశ్వర్ భవణ ని ర్మాణానికి సుమారు కోటి రూ పాయల వరకు ఖర్చు అవు తుందని,బసవేశ్వర భవనానికి నిధులు మంజూరు చేయాలని, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పా ర్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ ని కో రారు. ఈ సందర్భంగా ఆడే గ జేందర్ మాట్లాడుతూ త్వరలో నే నిర్మాణంలో ఉన్న మహాత్మా బసవేశ్వర్ నిర్మాణం కోసంస్పం దించి త్వరలోనే ఆత్మా బసవే శ్వర భవన నిర్మాణాన్ని సంద ర్శించి నిధుల కోసం తన వం తు సహాయ సహకారాలు అం దిస్తానని హామీ ఇచ్చారు. ఆడే గజేందర్ కలిసిన వారిలో లిం గాయత లింగ బలిజ సంఘం అధ్యక్షుడు కమిటీ సభ్యులు నాగనాథ్ అప్ప, సొంటకే ఆ నంద్ రావు, కమిటీ సభ్యులు శివ మూర్తి అనిల్ ఇచ్చోడ మా జీ మార్కెట్ చైర్మన్ ఆడేశిలా రాజేశ్వర్ ఉన్నారు.

